పోలీస్‌స్టేషన్‌ను డిఎస్‌పి ఆకస్మిక తనిఖీ

పరిసరాల పరిశుభ్రతపై అభినందనలు

విశాలాంధ్ర– యర్రగుంట్ల: యర్రగుంట్ల పోలీస్ స్టేషన్‌ను గురువారం జమ్మలమడుగు డిఎస్పి హుస్సేన్ పీరా ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిఎస్పి ఇక్కడి పోలీసు అధికారులకు పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే పలు విషయాలపై చర్చించారు. రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన డిఎస్పి హుస్సేన్ పీరా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. అంతకుముందు సిఐ నరేష్ బాబు పోలీసు స్టేషన్ కు సంబంధించి న వివరాలను డిఎస్పి కి తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సై కూడా పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 16, ఆగస్టు 2024 | 8 పేజీలు

జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

- సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యం - 78వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా అన్నమయ్య జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మౌలానా అబుల్‌కలాం ఆజాద్ వంటి ఎందరో చేసిన త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆ మహనీయులను స్మరిస్తూ ఘన నివాళు లర్పించారు. డాక్టర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాల మేరకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను వాటి ఫలాలను ప్రజలకు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడే విధంగా పాలన సాగిస్తామని తెలియజేశారు. మనందరం అనుసంధానం కావాలి మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మన రాష్ట్రం, మన దేశం మొదటి స్థానంలో ఉంటుందన్నారు. 2024- 2025 సంవత్సరంలో పీఎం కిసాన్ కింద 1.73 లక్షల రైతుల కుటుంబాలకు 34.64 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాను ఆర్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి ఉద్యానవన రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషించాలని ఈ ఆర్థిక సంవత్సరానికి7.18 కోట్ల రూపాయల ఆర్థిక కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించడం జరిగిందన్నారు. 75శాతం రైతుతో నీటి ఎద్దడి తట్టుకునే అధిక పశుగ్రాస ఉత్పత్తి విత్తనాలను రైతన్నలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు 90 శాతం రాయితీతో మినీ గోకులాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రాయచోటి, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లె నియోజక వర్గాలకు 24 కోట్ల రూపాయలతో మంజూరైన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా 3900 నివాస ప్రాంతాలకు త్రాగునీటిని ఇంటింటికి కులాయి కనెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో 6210 కోట్ల రూపాయలతో 276 కిలోమీటర్ల మేరకు చేపట్టిన8 రహదారుల నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేయుటకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఆర్ అండ్ బి ద్వారా 32 కోట్లతో వివిధ రహదారుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాయచోటిలో చేపట్టిన క్రికెట్ స్టేడియం శిల్పారామం, నగరవనం నిర్మాణం పనులను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం -2లో

ఎన్నడూ లేనివిధంగా నగరం అభివృద్ధి

మేయర్ సురేష్ బాబు, కమిషనర్ వై.ఓ.నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఎన్నడూ లేని విధంగా గడిచిన ఐదు సంవత్సరాలలో కడప నగరపాలక సంస్థ అభివృద్ధి దిశలో దూసుకెళ్లిందని కడప నగర మేయర్ సురేష్ బాబు అన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థల జెండా వందనం అనంతరం మేయర్ సురేష్ బాబు కమీషనర్ వై ఓ నందన్ లు మాట్లాడుతూ. నగరపాలక సంస్థలో పాలకవర్గం మూడు సంవత్సరాలు పూర్తయిందని నగరంలోని అన్ని కూడళ్ళు అభివృద్ధికి నోచుకున్నాయని తెలిపారు. కడప నగరపాలక సంస్థ అభివృద్ధి చెందిందంటే అధికారుల సహకారం కూడా ఎంతో ఉందిని అన్నారు. కడప నగర ప్రజలకు తాగునీటి సమస్య రానివ్వకుండా చూసుకుందామని నీళ్లు అందడం లేదన్న సమాచారం అందిన వెంటనే అలగనూరు నుండి నగర ప్రజలకు త్రాగునీళ్లు అందించామని తెలిపారు. చిన్నపాటి వర్షానికి జల మాయమవుతున్న రోడ్లను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ రాబోయే రోజుల్లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం విధులలో తమ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమిష్టి కృషితో సమగ్రాభివృద్ధిని సాధిద్దాం

ఇంఛార్జి రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమిష్టి కృషితో సమగ్రాభివృద్ధిని సాదిద్దాం అని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం 78వ స్వోతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాఘవ రాజు పురం గ్రామపంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద,అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద,పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రా న్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయాలన్న తపనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. కోడూరు టౌన్‌లో జాతీయ జెండాను పట్టుకుని విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమాలలో పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, కట్టా గుండయ్యానాయుడు, తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి,కారుమంచి సంయుక్త, పొన్నాటి వాసుదేవరెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,మహేంధర్ రెడ్డి,పిఎస్ వేణు,సంగరాజు రవికుమార్ రాజు,మౌలా పఠాన్,కొమ్మా శివ, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి,ముప్పాల రాజశేఖర్ రాజు, సాలవ రమణరాజు,కామిశెట్టి పార్థసారథి,కొప్పరపు అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత, సమగ్రతకు..

పోరాటాలకు సమాయత్తం కావాలి

సీపీఐ వైఎస్ఆర్ కడపజిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : దేశ స్వాతంత్రం కోసం ఎందరో అమరవీరుల స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రత కోసం అవిశ్రాంత పోరాటాల కోసం సమాయత్తం కావాలని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం అలుపెరగని పోరాటాలు చేసి పోలీసు కేసులు, నిర్బంధాలు, జైలు లెక్కచేయకుండా ఉరికొయ్యలు ముద్దాడిన అనేకమంది అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్రం ఉన్నారు. అలాంటి స్ఫూర్తి దాయకమైన పోరాటం ద్వారా సాధించుకున్న స్వాతంత్ర దేశంలో నేటి పాలకుల విధానాలు ప్రజలను మరింత దారిత్యానికి దిగజారుస్తున్నారా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ విధానాల అమలు లో చూపిన శ్రద్ధ దేశ ప్రజలకు పట్ల వారి సమైక్యత పట్ల ఏమాత్రం పట్టినట్టు వ్యవహరిస్తున్నారన్నారు ఎక్కడ చూసినా హింస పెట్రేగిపోతున్నప్పటికీ సంపన్న వర్గాలకు ఊడిగం చేసి దేశ సంపదను ప్రైవేటు వ్యక్తుల -2లో

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

పోరాట యోధులను స్మరించుకోవాలి : జనసేన

విశాలాంధ్ర – జమ్మలమడుగు : బ్రిటిష్ పాలను ఎదిరించి ఎంద రో సమర యోధులు నిస్వా ర్ధంగా సేవలను అందించారని జమ్మలమడుగు జనసేన కో- ఆర్డినేటర్ సల్లంశెట్టి నాగార్జున పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులతో కలిసి ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. . జన సైనికులు ,వీర మహిళలు శ్రేయస్సు కోసం క్రియాశీల పార్టీ సభ్యత్వం పేరుతో పవన్ కళ్యాణ్ భరోసా కల్పించారని తెలి పారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, భాష, వినయ్, జనసైనికులు పాల్గొన్నారు.

బి.మఠంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాల యాలు పాఠశాల లు విద్యాసంస్థల్లో సచివాలయాలలో, 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను తహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్, దామోదర్ రెడ్డి జాతీయ జెండాను వారి సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లలో ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ జాతీయ జెండాను పరిష్కరించారు, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మనాభ మూర్తి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయాలలో ఆవిష్కరించారు. ప్రభు త్వ వసతి గృహాలలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పురవీధుల్లో జాతీయ జెండాతో ర్యాలీలు చేపట్టారు.

లైన్‌మెన్‌కు ఉత్తమ అవార్డు: మండలంలో విద్యుత్ శాఖలో

పనిచేస్తున్న టౌన్ లైన్మెన్ రమేష్ కు మైదుకూరు డివి జన్ లోనే ఉత్తమ లైన్మెన్ గా జిల్లా విద్యుత్ శాఖ అధి కారి చేతుల మీదు గా ఉత్తమ అవార్డును పొందారు. అవార్డు గ్రహీత రమే ష్ మాట్లాడు తూ తన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో ఎల్లప్పుడూ అధికా రులకు అందుబాటులో ఉంటూ నిబద్ధతతో విధులు నిర్వహిస్తానన్నారు.

..సమన్వయంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) జరుగుతుందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మైదానంలో వివిధ శాఖల శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ ఉద్యానవన గృహ నిర్మాణ పశుసంవర్ధక పంచాయతీరాజ్ పురపాలక శాఖ అగ్నిమాపక శాఖ వైద్య ఆరోగ్యశాఖ 108, 104, 102 వాహనాలు ప్రగతి శకటాలను ప్రదర్శించారు. అనంతరం పోలీసు జాగిలాలు, ఎర్రచందనం వాహనాల గుర్తింపు తదితరాలు చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేయగా ప్రతి ఒక్కరు చప్పట్లతో అభినందించారు. అనంతరం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు అవా ర్డులు సేవా పథకాలు ప్రశంసా పత్రాలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం స్వతంత్ర సమర యోధుల మరియు వారి కుటుంబాల సభ్యులను మంత్రి ఘనంగా సన్మా నిం చారు. అలాగే 267.99 కోట్ల విలువైన ఆస్తు లను లబ్ధిదారులకు మం త్రి పంపిణీ చేశా రు. కార్య క్రమం లో జిల్లా కలెక్టర్ శ్రీధ ర్ చామ కూరి, ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, డిఆర్ఓ, అధికా రులు, ప్రజలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,**KALAKADA KARISHMA** W/o **KALAKADA IBRAHIM** (Old Name), DNO. 25/ 218 Up, Matti Masid Street, Proddutur, YSR Dt, AP. Have changed my name as SHAIK **KALAKADA KARISHMA** (New Name).

విశాలాంధ్ర -రాజంపేట: మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని శ్రీ షిరిడి సాయి రెయిన్బో హై స్కూల్ కరస్పాండెంట్ గుర జాల రెడ్డయ్య అన్నారు. భారత దేశ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నూనె వారి పల్లి సమీపంలో ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయి రెయి న్బో హై స్కూల్ లో గురువారం జాతీయ జెండాను ఎగురవేసి, అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడు కలను నిర్వహించారు. విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్నటువంటి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

శ్రీ చైతన్య పాఠశాలలో: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశం కోసం పోరాడిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగా లన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సాంస్కృ తిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జ్ సంధ్య, వ్యాయామ ఉపాధ్యా యులు చంద్రశేఖర్, షాబు, నాగేంద్ర, మురళి మోహన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే రాజంపే పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలైన రాజు హై స్కూల్, అక్షర హై స్కూల్, రీజెన్సీ నలంద పాఠశాలలో, ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో, రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం హై స్కూల్ నందు

గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలైన తాసిల్దార్, మున్సిపల్, ఎంపీడీవో, అటవీ శాఖ, పంచాయతీరాజ్, రైల్వే స్టేషన్, సచివాలయాలు, టిడిపి, జనసేన, బిజెపి కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఏఐటీయూసీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, సిపిఐ నాయకులు మహేష్, ఏఐటీయూసీ నాయకులు ఏం ఎస్ రాయుడు కార్మికులతో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసి, ప్రాణాలు అర్పించి బ్రిటిష్ పరిపాలనను తరి మికొట్టిన మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని దేశం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విద్యనభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకుందాం

విశాలాంధ్ర-గాలివీడు: విద్యనభ్యసించిన పాఠశాల ఋణం తీర్చుకునేందుకు ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన దిశగా నడుం బిగించాలని పూర్వాపు విద్యార్థులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గుండ్లచెరువు గ్రామంలో లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సూర్య ఈవెంట్స్ వారి సౌజన్యంతో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎంపీయూపీ స్కూల్, అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు, బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిధిలుగా పాల్గొన్న జీఎంటీ కోఆర్డినేటర్ లైయన్ హరినాథ రెడ్డి, జోనల్ చైర్మన్ లైయన్ మహమ్మద్ మాట్లా డుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, సొంత ఊరు,చదివిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు వచ్చిన అవకాశాలను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నా రు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉమాప్రభాకర్,రాష్ట్ర వాల్మీకి యూత్ ప్రెసిడెంట్ బండి వెంకట సాయి పరశు రాం,సూర్య ఈవెంట్స్ అధినేత సూర్యప్రకాష్,లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు లయన్ హరీష్ చంద్ర, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎందరో వీరుల త్యాగఫలం స్వాతంత్ర్యం

విశాలాంధ్ర- గాలివీడు: ఎందరో వీరుల త్యాగ ఫలమే మనము అనుభవిస్తున్న నేటి ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు అని తాసీల్దార్ భాగ్యలత అన్నారు.గురువారం మండలవ్యాప్తంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ భాగ్యలత,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనువాసులు, ఎంపీపీ జల్లా పద్మావతమ్మ,పోలీస్ స్టేషన్లో ఎస్సై రామకృష్ణ, గ్రామ సచివాలయంలో వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంతే గాక పాఠశాలల్లో విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు,వివిధ ప్రభుత్వ,ప్రైవేటు కార్యాల యాల్లో సిబ్బంది మువ్వన్నెల జండాలను రెపరెపలాడించారు.

జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర – సుండుపల్లి : మండల కేంద్రంలో 78 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 250 మీటర్ల జాతీయ జెండాతో లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ర్యాలీని లిటిల్ ఫ్లవర్ పాఠశాల నుండి మండల ప్రధాన కూడలి తోపాటు పురవీధులలో భారీ ర్యాలీని ప్రదర్శించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయా ల్లో మువ్వన్నల జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ దైవాధీనం సిబ్బందితో కలిసి జెండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాల యంలో మండల ఎంపీపీ రాజమ్మ, ఆధ్వర్యం లో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ సహాయ రెడ్డి నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు. మండల వ్యాప్తంగా జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

..పోరాటాలకు సమాయత్తం కావాలి

(మొదటి పేజీ తరువాయి) చేతుల్లో పెట్టడానికి నరేంద్ర మోడీ చూపిస్తున్న అత్యుత్సాహం ఈ దేశంలో నూతన పరిశ్రమ ఏర్పాటు చేయడంలో ఉన్న పరిశ్రమలను కాపాడడంలో లేదన్నారు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న అన్ని పరిశ్రమలను కారు చౌకగా అమ్మడమే కాకుండా ఏ ఒక్క పరిశ్రమను కూడా పరిరక్షించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. హిందూ మతోన్మాద దేశంగా చూపించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం లెక్కలేనన్ని మత దాడులను చేస్తూ ముస్లింల పైన, క్రిస్టియన్ల పైన సిక్కుల పైన మహిళల పైన దాడులు, హత్యాచారా లకు పాల్పడుతున్నప్పటికీ మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోగా దాడులు చేస్తున్న వారిని ప్రోత్సహిస్తుండడం సిగ్గుచేటు అన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఇద్దరు కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం తానా అంటే తందానా అనే విధంగా పాలన కొనసాగిస్తూ రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతీస్తూ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఓడరేవులు రైల్వే మార్గాలు ప్రభుత్వ భూములు అన్ని కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి గంగిరెద్దుల తలువు కూడా సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్ కేసి బాదుల్లా నగర కార్యవర్గ సభ్యులు నాగార్జున రెడ్డి లింగన్న భాగ్యలక్ష్మి శంకర్ నాయక్ బ్రహ్మం సుబ్బరాయుడు బాబు పకీరప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర తేజ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,**KALAKADA IBRAHIM** S/o **KALAKADA ALI - HYDAR** (Old Name), DNO. 25/218 Up, Matti Masid Street, Proddutur, YSR Dt, AP. Have changed my name as SHAIK **KALAKADA IBRAHIM** (New Name).

త్యాగమూర్తుల పుణ్యఫలమే దేశ స్వాతంత్ర్యం

విశాలాంధ్ర-రాయచోటి : ఎందరో త్యాగమూర్తుల పుణ్యఫలమే భారతదేశ స్వాతంత్ర్యమని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల పోటీల యందు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంస పత్రాలను మంత్రి రాంప్రసాద్ రెడ్డి అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యాసంస్థల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా : 78వ స్వాతంత్ర్యదినోత్సవవేడు కల్లోభాగంగా స్థానిక శ్రీచైతన్య ఐదు పాఠశాలల్లో జెండాపండుగను ఘనంగా జరుపుకున్నారు. కలెక్టరేట్ వద్దగల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ ఆవరణంలో జరిగిన వేడుకల్లో కడప జిల్లా ఎజిఎం డి.రమణయ్య ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషాతో కలిసి జెండాను ఎగుర వేశారు. వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో పాఠశాల ప్రాంగణమంతా శోభాయమానంగా ఆహ్లాదకరమైన పండుగ వాతావరణంతో సందడిగామారింది. తర్వాత వ్యాసరచన, వక్రృత్వపు పోటీల్లో విజేతలకు బహుమతు లు, మెడల్స్‌తో పాటు ప్రశంశా పత్రాలను అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగం గా పిల్లలు దేశభక్తి గీతాలకు నృత్యప్రదర్శనలుచేసి అందర్నీ అలరించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్స్ కళాభారతి, నాగనరేంద్ర,శివార్జునరెడ్డి, రాధిక, వైస్ ప్రిన్సిపాల్ జీవానం దం ఎఒలు రవి, వెంకట్రాజు, ధనాంజనేయులు, రామనాథ్ డీన్‌లు శివప్రసాద్, అల్లాబక్సు, ప్రసాద్, ఇన్‌చార్జిలు నరసింహ, పద్మ పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన జార్జ్ క్లబ్ కమిటి సభ్యులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు డీఎస్పీ భక్తవత్సలంను జార్జి క్లబ్ కమిటి సభ్యులు కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భక్తవత్సలంను జార్జిక్లబ్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, అడ్వకేట్ ఎల్.గంగిరెడ్డి, కమిటీ సభ్యులు, రిటైర్డ్ ఎస్ఐ శంకర్ రావు, డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

దేశ పౌరులుగా తీర్చి దిద్దాలి

విద్యా కమిటీ చైర్మెన్ లాల్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విధ్యార్థులకు చక్కని విద్యతో పాటు ఈ దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చి దిద్దాలని ఉర్దూ హైస్కూల్ విద్యా కమిటి చైర్మెన్ ఎస్.ఎమ్ లాల్ బాష పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మోడంపల్లె ఉర్దూ హైస్కూల్‌లో జాతీయ జెండాను ఎగుర వేశారు. లాల్ బాష మాట్లాడుతూ విధ్యార్థులకు చక్కని విద్యతో పాటు, మంచి నడవడిక, ఈ దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో జెండా వందనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణం లో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కామ్రేడ్ తిరుపతి రెడ్డి కాలనీలో, ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద రెండు సెంటర్లలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి మిఠాయిలు కేకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, శాఖ కార్యదర్శి బెల్లం బాషా, రమేష్, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, హసన్ వల్లి, చాంద్ భాషా, విశ్వాసమ్మ, జ్యోతి, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, విష్ణు, పార్టీ ప్రజాసంఘాల ఆటో యూనియన్ నాయకులు చంద్ర, వెంగయ్య , అన్వర్, షరీఫ్, సుధాకర్, బాలమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమరయోధుల సేవలను స్మరించుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జమ్మలమడుగు : స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ సేవలను, త్యాగాలను స్మరించుకోవాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు మండలంలోని దేవగుడి గ్రామంలో ఉదయం 07 గంటలకు జాతీయ జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే 08 గంటలకు జమ్మలమడుగు మున్సిపాలిటీ కార్యాలయం, 9 గంటలకు ఎంపీడీవో కార్యాలయం , 10 గంటలకు జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా వందనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. జమ్మలమడుగు మున్సిపాలిటీకి ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, మరిన్ని నిధులతో సమగ్రాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో వీరుల త్యాగ ఫలితమే మనకు స్వతంత్రం సిద్ధించింది అని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగింజల

చంద్రమౌళి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని వారి కార్యాలయం నందు చేనేత కళాకారులతో కలిసి జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలు మరియు మైనార్టీలకు స్వతంత్ర ఫలితాలు అందాలన్నారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల దాసు, నరసింహులు, భాష, శివ ,చంద్ర మరియు చేనేతలు పాల్గొన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకుందాం

విశాలాంధ్ర - యర్రగుంట్ల : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం అర్పించిన మహనీ యుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రముఖ వ్యాపారవేత్త, ట్రాన్స్‌పోర్టు అధినేత కల్లూరు గంగాధర్‌రెడ్డి (కెఓఆర్) పేర్కొన్నా రు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశాభివృద్ధిలో విద్యార్థు లు, యువత కీలకం కావాల్సి ఉందన్నారు. తెల్ల దొరల పాలనపై మహనీయులు సలిపిన పోరాట ఫలి తంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన గుర్తు చేశా రు. వారి ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణం గా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కళాశాలకు సంబందించి 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.40 వేలు నగదు ప్రోత్సాహకం సభికుల హర్షధ్వానాల మధ్య అందజేశారు. అలాగే కళాశాల లెక్చరర్ దీప కూడా రూ.5వేలు ప్రోత్సాహక నగదు బహుమతి అందించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపల్ త్రిమూర్తి రెడ్డితో కలిసి ఆయన జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రిన్సిపల్ గౌరవ వందనం సమర్పించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, దుకాణాదారులు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాధవ కృష్ణారెడ్డి, సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ మహమ్మద్ రఫీ, సబ్ ఇన్స్‌స్పెక్టర్లు విద్యాసాగర్, హృషికేష్ రెడ్డి, ఎంపీడీఓ నాగప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు ఓబులేసు, రామయ్య, ఎంపీపీ లక్ష్మిదేవి, ఏఐటీయూసీ మరియు సీపీఐ నాయకులు వెంకటరమణ, మనోహర్ బాబుల ఆధ్వర్యంలో వారి వారి కార్యాలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారి చేతుల్లో బానిసలుగా బ్రతుకున్న భారతీయ పౌరుల బానిస సంకెళ్లు తెంచి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి త్యాగాలు, ధైర్య సాహసాలను కొనిఆడారు. అనంతరం మాజీ ఆర్మీ జవాన్ షేక్ హాజీవల్లి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

బాల బాలికల గ్రంధాలయంలో జెండా వందనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంధాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సం సంధర్భంగా రిటైర్డ్ హెడ్మాష్టర్ టి.రాజశేఖర్ రాజు, రిటైర్డ్ తెలుగు పండితులు జి.వెంకటేశులు ముఖ్య అతిధులుగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిచారు. అనంతరం విద్యార్థుల చేత జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, విధ్యార్థులు పాల్గొన్నారు.

సమరయోధుల కుటుంబాలను సత్కరించిన మంత్రి

విశాలాంధ్ర - సుండుపల్లె : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో స్వాతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చామకూరి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు కలిసి సీనియర్ సిటిజన్లు సుండుపల్లి మండలానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి కుమారుడు యర్రపురెడ్డి శివరామరెడ్డి,రామాపురం మండలానికి చెందిన సుద్ధమల్ల నాగమ్మలను గౌరవప్రదంగా ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివన్నారు.

మండల ఎస్ఐగా శ్రీనివాసులు: మండల ఎస్ఐ గా యం.శ్రీనివాసులు ఆగస్టు 15 పండుగ రోజు గురువారం బాధ్యతలు చేపట్టారు, అనంతపురం జిల్లా పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తు సాధారణ బదిలీలల్లో భాగంగా సుండుపల్లి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు, మండలంలో శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు, యువత క్రికెట్ బెట్టింగ్,మట్కా, జూదం లాంటివి జారితే పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు, అల్లర్లు,గొడవలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థినులకు బహుమతులు ప్రదానం :

సుండుపల్లి మండల పరిధిలోని మడితాడు పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత మడితాడు ఉర్దూ పాఠశాలలో 2023-24 వ సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన ముగ్గురు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అబీదుల్లా ప్రోత్సాహక నగదు బహుమతులను ప్రధానం చేశారు, మొదటి బహుమతి షేక్ మహమ్మది సుండుపల్లె 546 మరులు 5 వేలు,ద్వితీయ బహుమతి షేక్ యునెన్ బెస్తపల్లి 529 మార్కులు 3వేలు మూడవ బహుమతి షేక్ సాయిరాం,నడిమి తురకపల్లె 517 మార్కులు 2వేలు రూపాయలు ఆగష్టు 15 స్వాతంత్ర వేడుకల్లో భాగంగా అందజేశారు పాఠశాల కమిటి ఛేర్మెన్, ఉపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

సురేష్ బాబుకు ఉత్తమ సేవా అవార్డు :

సుండుపల్లె మండలంలో పంచాయతీ కార్యదర్శి గా మర్రిపాటి సురేష్ బాబు విధులు నిర్వహిస్తూన్నారు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ సేవా అవార్డు,ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

త్యాగమూర్తుల పుణ్యఫలం స్వాతంత్ర్యం : ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎందరో త్యాగ మూర్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని వారి పుణ్య ఫలాలను యావత్ భారత జ్యాతి గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జార్జి కారోనేషన్ క్లబ్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్ర మంలో జార్జి కారోనేషన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సీ.రవీంద్ర నాథ్ రెడ్డి, సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, జాయింట్ సెక్రటరీ బి.ఈశ్వర్ రెడ్డి, కమిటీ మెంబర్లు రాజీమనోహర్, లక్ష్మి నారాయణరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ ఏ.శంకర్‌రెడ్డి, డాక్టర్ బి.అంక నారాయణ, శివచంద్రారెడ్డి, ఎం.కొండారెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ శంకర్‌రావులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయుల జెండా వందనం : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు జెండా ఎగురవేసి జెండా వందనం గావించారు. ఈ కార్యక్రమం లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్‌లో : పట్టణంలోని గీతాంజలి హైస్కూల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా పాఠశాలలో జాతీయ జెండాను విధ్యార్థుల నడుమ కరస్పాండెంట్ శివరామిరెడ్డి ఎగుర వేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా విధ్యా ర్థిని, విధ్యార్ధులు జాతీయ జెండా వస్త్ర ధారణను ధరిం చారు. అనంతరం జాతీయగీతాన్ని విధ్యార్ధులు ఆలపించారు.

జిల్లా ఆసుపత్రిలో : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆసుపత్రిలో జాతీయ జెండాను ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సి.ఆనంద్ బాబు, పెథాలజి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ గోపాల్, నర్సింగ్ సూపరిండెంట్ రాణి జెండా వందన కార్యక్రమం గావించారు. జెండా వందన కార్యక్రమంలో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బందితో పాటు ఏపీజీఈఏ తాలుకా సెక్రటరీ డి.రామచంద్రయ్య, ఎం.ఓబులేసు, ఏఓ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా 26మందికి బెస్టు వర్కర్లుగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు అవార్డులు అందజేశారు.



సీపీఐ కార్యాలయంలో : పట్టణంలోని స్థానిక పెన్నానగర్ లో ని సీపీఐ కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్స వాన్ని పుర స్కరించు కొని సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు జెండాను ఎగుర వేశారు. ఈ వేడుకలలో సీపీఐ సమితి సభ్యులు మచ్చ శ్రీను, బాషా, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు అనిమెల దస్తగిరి, కశెట్టి సురేష్‌కుమార్, జహీర్, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, సహాయ కార్యదర్శి ఎబనైజర్ టోని, తౌసిఫ్, మౌనిష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో ఏఐటీయూసీది అలుపెరుగని పాత్ర

వాడవాడలా వైభవంగా మువ్వన్నెల జెండా పండుగ

విశాలాంధ్ర-కడప రూరల్ : స్వతంత్ర పోరాటం లో ఏఐటీయూసీ పాత్ర అలుపెరగనిదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం కడప నగరంలోని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప పాత రిమ్స్ ఆటో స్టాండ్ దగ్గర 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట్ శివ. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున రెడ్డి. ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం నగర అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, నారాయణ, అంకుశం. పాల్గొన్నారు.

వల్లూరులో: శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ పాఠశాల నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. గురు వారం శ్రీ అదాల శేష గిరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంకదారి ఆంజ నేయులు మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర సమర యోధుల గురించి వివరించాడు. వారిని ఎప్పటికీ మర్చిపోకుండా గుర్తుంచుకునేలా విద్యార్థులకు చెప్పాడు.

మైదుకూరులో: ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మున్సిపల్ కార్యాలయంలో, జెండా వంద నం చేశారు. క్రీడలలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు బహుమతుల ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ప్రతి సచివాలయంలో అనుసంధానమైన కౌన్సిలర్లు సచివాలయం సిబ్బందితో కలసి జండా ఎగరవేశారు.

రామాపురంలో: మండలంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఘనంగా ప్రభుత్వ కార్యాలయాలు. పాఠశాలలు. ప్రైవేటు పాఠశాలలో వాడవాడలా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మొదటిగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సూర్య నారాయణ రెడ్డి తాసిల్దార్ రామాంజ నేయులు ఎస్సై సుధాకర్ రెడ్డి ప్రభుత్వ కార్యాల్లోనూ ఆదర్శ పాఠశాల లో కస్తూర్బా పాఠశాలలో డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆయా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో గ్రామపం చాయతీ సచి వాలయంలో గ్రామ సర్పంచులు. గ్రామ కార్యదర్శులు. ఆధ్వర్యంలో మరి యు అన్ని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలను జరుపుకున్నా రు. ఈ కార్యక్ర మంలో జడ్పి టిసి వెంకటరమణ. సర్పం చ్ ధనలక్ష్మి. నాగభూషణ్. ఆంజనేయులు. రామాంజనే యులు. రవిశంకర్ రెడ్డి. టిడిపి నాయకు లు బాలిచెట్టి చంద్ర మౌళి. రేఖం నారాయణ ఆంజనే యులు శివయ్య రాజా. ఎంఎల్ వెంకటరామిరెడ్డి. తిమ్మారెడ్డి. చిట్టి రెడ్డయ్య. బాలకృష్ణ. పాల్గొన్నారు.

ప్రపంచ చరిత్రలో స్వాతంత్ర్యోద్యం ఒక మహోజ్వల ఘట్టం

టీడీపీ కార్యాలయంలో

మున్సిపల్ కార్యాలయంలో

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో

విశాలాంధ్ర-పులివెందుల: స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచ చరిత్రలో మరిచిపోలేని ఒక మహోజ్వల ఘట్టమని వక్తలు శ్లాఘించారు. పులివెందుల నియోజక వర్గ వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాను అవిష్కరించి, విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. దేశభక్తి గేయాలు ఆలపించారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, పోరాట పటిమ, మహనీయుల త్యాగాలు తదితర అంశాలను వక్తలు వివరించారు.

టీడీపీ కార్యాలయంలో: స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం 78వ సాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి జాతీయజెండాను ఆవిష్కరించారు.

మున్సిపల్ కార్యాలయంలో: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డితో పాటు వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పలువురు కౌన్సిలర్లు హాజర య్యారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని, దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో: పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 14వ వార్డు కౌన్సిలర్ అలమూరి విజయ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి స్వాతంత్ర్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్బంగా విద్యార్థుల వేషదారణ ఆకట్టుకుంది.

ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జాతీయజెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్యోద్మమ చరిత్ర, మహానుభావుల త్యాగాలను వక్తలు వివరించారు. నేటి యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్ఎస్ బేగ్, అధ్యాపకులు డాక్టర్ నివేదిత, అరుణ, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తిరెడ్డి, కె సుబ్బారెడ్డి, పిడి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తొండూరులో: తొండూరు మండల వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల యందు అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇనగలూరు గ్రామంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కౌశల్యాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్య ఉద్యమ చరిత్రను ఆమె ప్రసంగంలో విద్యార్థులకు వివరించారు.

లింగాలలో: లింగాల మండల వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ త్రిభువనరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రమాదేవి, అలాగే ప్రభుత్వ పాఠశాలల వల్ల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సింహాద్రిపురంలో: సింహాద్రిపురం మండల వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాగా స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వద్ద బిజెపి నాయకులు పాల్గొని స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను వివరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్లయ్య, తమ్మిశెట్టి రామాంజి, లక్ష్మినారాయణరెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లె మండల వ్యాప్తంగా గురు వారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆయన జాతీయజెండాను ఎగుర వేతాశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వేమరాజా, ఆరుశేర్ల సుబ్బరాయుడు, రవి, నాగరాజు, వెంకటేశ్, మహబూబ్‌బాషా, వేమయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో

లింగాలలో

సింహాద్రిపురంలో

వేంపల్లెలో

మైదుకూరులో ఘనంగా జెండా పండుగ

విశాలాంధ్ర మైదుకూరు : భారతదేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మైదుకూరు కేంద్ర కార్యాలయం లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పందిటి మల్హోత్రా జాతీయ జండాను ఎగరవేసి జండా వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి అర్పించడం జరిగినది. జనసేనా పిలుపు మేరకు 'ప్రతి చోట ఎగరాలి తిరంగ జెండా'లో భాగంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మైదుకూరు నియోజక వర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో జనసైనికుల సమక్షం లో స్వతంత్ర సమరయోధులని స్మరించుకుంటు జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముద్దం రమణ, శేఖర్, నాయుడు, సురేష్, గోపాల్ హరి, మచయ్య,తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువన్నెల పతాకం

విశాలాంధ్ర - మైలవరం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ కార్యాలయము లో ఎంపిడిఓ శంషాద్ భాను, మైలవరం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ సురేష్, తలమంచిపట్నం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ హనుమంతు అలాగే వద్దిరాల జిల్లా ఉన్నత పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ కొర్రపాటి హరి, ప్రాథమిక పాఠశాల లో కమిటీ చైర్మన్ అల్లంరాజు గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వద్దిరాల పాఠశాలలో విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంపిపి దంపతులైన చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి, చెరెడ్డి సావిత్రి లు ఆరు వేల రూపాయలు బహుమతి అందించినట్లు ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది సూర్యాపేద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, వేంపలాకు బాలరాజు యాదవ్, మాజీ సర్పంచ్ సింగనపల్లె చంద్రశేఖర్ రెడ్డి, నిలికంఠ రెడ్డి,పాపిరెడ్డి,హరి పాల్గొన్నారు.

రాములోరిని దర్శించుకున్న మంత్రి సతీమణి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సతీమణి ఇందిర గురువారం దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో గురువారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ రమణమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్ర, సీఐ కార్యాలయంలో సీఐ మోహన్‌కుమార్, ఒంటిమిట్ట పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ మధుసూదన్‌రావు, ఒంటిమిట్ట హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ ఆంజనేయులు, చైర్మన్ షేక్ షఫీ, ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఒంటిమిట్టలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆటోలకు జెండాలు కట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -కడప : కడప నగర శివారులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లు, గ్రేడ్-1నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీకాంత నర్సింగ్ సిబ్బంది, పరిపాలన విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ మానసిక ఆసుపత్రి లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. వెంకట్రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మానసిక ఆసుపత్రి డాక్టర్లు వంశీ, చైల్డ్ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ కె. లక్ష్మీ నారాయణ, నర్సింగ్ సిబ్బంది, పరిపాలన విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటంలో: స్థానిక సిద్దవటం

మేజర్ గ్రామపంచాయతీ బ్రాహ్మణ వీధి లో ఉన్న శ్రీ సాయి హై స్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఈ సందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య ఎందరో మహనీయులు పోరాటం ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేవతిదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కమలాపురంలో : నగరంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నగర పంచాయతీ కార్యాలయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయంలో వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు నగరం లోని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు బాధ్యత న్యాయ మూర్తి జాతీయ జెండా ను ఎగరవేశారు. స్థానిక తహసీల్దార్ శివరామిరెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బద్వేలులో: 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధా ప్రభుత్వ ఆసుపత్రి ,బద్వేల్ మున్సిపాలిటీ నాగభూషణం కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ సాయి, గోపాల్ స్వామి, కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ముఖ్యఅతిథిగా హాజరై విద్యా కమిటీ చైర్మన్ జి.రాజేశ్వరితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.పెంచలయ్య, మాదన విజయ కుమార్, విద్యా కమిటీ వైస్ చైర్మన్ పెంచలమ్మ, ఉపాధ్యాయులు టి.వి. సుబ్బా రావు, పి.సుబ్బరాయుడు, ఎస్. వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, వై.రామ్మోహన్, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కడప పోలీస్ పెరేడ్ మైదానంలో ఉత్తమ జిల్లా అధికారులుగా ప్రశంసాపత్రాలను అందుకుంటున్న జిజిహెచ్ రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు.

విశాలాంధ్ర- కడప

హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఫణిరావు, ముత్యాల ప్రసాదరావు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారంటే కారణం ఎందరో అమరవీరులు చేసిన త్యాగఫలమే స్వాతంత్ర్యమన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్, రాజు, శారద, శ్రీనివాసులు, ఖాజావల్లి తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం వాడవాడల మువ్వన్నెల జెండా రెపాలాడింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , తాసిల్దార్ కార్యాలయంలో లక్ష్మీ ప్రసన్న, పోలీస్ స్టేషన్లో సీఐ కొండారెడ్డి , కోర్టు నందు జడ్జి ఫైజున్నిసా , విద్యాశాఖ కార్యాలయం పై ఎంఈఓ చక్రనాయక్ , వ్యవసాయ కార్యాలయంలో ఏడి జయరాని , ఏపీ మోడల్ స్కూల్ నందు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మణి , విశ్వనాథ టిడిపి మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ యనమల మదన్మోహన్ , అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ పరిమళ , కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు ప్రిన్సిపల్ నాగలక్ష్మి , కమ్యూనిటీ ఆసుపత్రి నందు సూపరింటెండెంట్ నిలోఫర్ బేగం , దేవలంపల్లి , కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద డాక్టర్లు సిద్దయ్య , నజియా బేగం , ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండా రెపరెపలా డింది. పాఠశాలలో విద్యార్థులు భరతమాత , స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో విద్యార్థులు ఆ ప్రదర్శనలు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శివశంకర్ రెడ్డి , వైస్ చైర్మన్ చలపతి , రాష్ట్ర దళిత వేదిక ఉపాధ్యక్షుడు ఓబులేసు , హెచ్ఎం వెంకటేశ్వర్లు , రమణమ్మ , రామాంజనేయులు పాఠశాల కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏఎన్ఎంగా పుష్పలత : 78వ స్వాతంత్ర

దినోత్సవ సందర్భంగా రాయచోటి కలెక్టర్ కార్యాలయం ముందు ఉత్తమ ఏఎన్ఎం గా పుష్పలత డిఎం అండ్ హెచ్ ఓ కొండయ్య అసిస్టెంట్ డిఎం అండ్ హెచ్ ఓ శైలజ డిపిఎంఓ రియాజ్ బేగ్ చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. లక్కిరెడ్డిపల్లి, దేవలంపల్లి, కోనం పేట

ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

నలంద పాఠశాలలో: స్థానిక నలంద పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం లో లక్కిరెడ్డిపల్లి యం. పి. పి. సుదర్శన్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. ఎందరో వీరుల త్యాగఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో యం పి. పి రెడ్డెయ్య, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకన్నారాయణరెడ్డి. పలువురు యం పి టి సి లు. పాఠశాల ప్రధానోపాధ్యయుడు బాలసుబ్రమన్యమ్. డైరెక్టర్ రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీలేరు కోర్టుబిల్డింగ్ సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి-ఇ.భీమారావు

విశాలాంధ్ర- పీలేరు :పీలేరులో ఉన్న కోర్టు సముదాయాలను పాత కోర్టులను కాల పరిమితి అయినందువలన వాటి సందర్శానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి విచ్చేశారు. 11వ అదనపు జిల్లా జడ్జి, బార్ అధ్యక్షులకు, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారితో సమావేశం నిర్వహించారు. పాతవాటికి మరమ్మతులు చేయాలా, లేకుంటే ఇతర గవర్నమెంట్ బిల్డింగ్స్ లో షిఫ్ట్ చేయాలా, అనే దానిపై పీలేరు కోర్టు న్యాయమూర్తులకు, బార్ అధ్యక్షులకు, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారికి రిపోర్టు రూపంలో ఒక వారం రోజులలో ఉన్న తనకు తెలియజేయాలని ప్రధాన జిల్లా జడ్జి తెలియజేశారు. దానిపైన రిపోర్టు ఆధారంగా హైకోర్టు వారికి తెలియజేస్తామని వివరించారు. అలాగే కోర్టు నిర్మించే ఖాళీ స్థలాన్ని పరిశీలించి, న్యాయమూర్తుల నివసించే బంగ్లా అని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి రవి, బార్ అధ్యక్షులు బీసీ పురుషోత్తం రెడ్డి,వారి మెంబర్స్ మరి న్యాయవాదులు ఆర్ అండ్ వీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

పీలేరులో మురిపించిన మువ్వన్నెల జెండాలు

విశాలాంధ్ర- పీలేరు :78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడ వాడలా ఎగిరిన మువ్వన్నెల పతాకాలు చూపరులను మురిపిస్తూ వినీలాకాశంలో రెపరెపలాడాయి. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పీలేరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలను చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక కోర్టు సముదాయంలో 9వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మ, సీనియర్ సివిల్ జడ్జి కె. రవి, పోలీస్ స్టేషన్లో ఎస్సైలు మల్లికార్జున రెడ్డి బాలకృష్ణ నాయుడు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ భీమేశ్వరరావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి, ఏపిఎస్పీడిసిఎల్ కార్యాలయంలో ఈఈచంద్ర శేఖర్ రెడ్డి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి,ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి, విశ్రాంత సైనికోద్యోగుల సంఘం కార్యా లయంలో సంఘ నాయకులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. విద్యా సంస్థల్లో విద్యార్థు లకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. వక్తలు స్వాతంత్ర దినోత్సవ ప్రత్యేకతను చాటారు. విద్యార్థులు జాతీయ నాయకుల ఆహార్యంలో 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. వివిఎస్ఎన్ సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత్రి వి. మాధవి పర్యవేక్షణలో విద్యార్థులు ర్యాలీగా నాలుగురోడ్ల కూడలికి చేరుకుని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు భారత సైనికులు, జాతీయ నాయకులు, భరతమాత ఆహార్యాలతో చేసిన విన్యాసాలు చూపురులను ఆకట్టుకున్నాయి.

మిట్స్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె సమీపం అంగళ్ళులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి పథాక ఆవిష్కరణచేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ దిన దినాభివృద్ధి చెందుతున్నాదని, విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలని ఆయన అన్నారు. ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశంగా అందరూ చెప్పుకుంటారు కానీ కంప్యూటర్ యాప్స్‌లో యూపీఐ, ఆధార్‌లు చేసిన ప్రభంజనం చెపుకోలేనిది అని ఆయనన్నారు. ప్రపంచ స్థాయిలో ఈ రెండు యాప్ లు ప్రభంజనాన్ని సృష్టిచాయని చెప్పడంలో అతిశయోక్తి లేదని అన్నారు. కళాశాలలో యెన్.సి.సి లో మహిళా విభాగమును ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని యెన్.సి.సి వారికి తెలిపారు.ఈ కార్యకమం లో నాదెళ్ల ద్వారకనాథ్, ప్రెసిడెంట్, ఆర్ ఆర్ ఆర్ అకాడమీ కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్, ఫిసికల్ డైరెక్టర్ దామోదరన్, యెన్.ఎస్.ఎస్ లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్. సమీనా, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి : స్థానిక చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థల నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల,ఆనంద వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త శశిధర్ రావు శ్రీకృష్ణ థియేటర్స్ యజమాని ఊ చేతులు మీదుగా వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనంద తో కలిసి పతాకావిష్కరణ కావించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, రేవతి ఫౌండేషన్ అధినేత శ్రీ రామమూర్తి ప్రత్యేక అతిథిగా విచ్చేసి చిన్నారులకు తనదైన శైలిలో ఒప్పించి మెప్పించి ఉత్సాహపరిచి స్వాతంత్రోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు, సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి, సంస్థ కోశాధికారి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, వాసు దేవ నాయుడు గారు, అలాగే లిజీవదాత ఫ్రెండ్స్ గ్రూప్‌లి సభ్యులు లిజై భీమ్ ఫౌండేషన్ సభ్యులు, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రెడ్డి ప్రసన్న గౌస్య బేగం అజయ్,రెడ్డి శేఖర్, జనార్ధన్ వెంకటేశ్వర ప్రసాద్, ఆనంద వృద్ధాశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

శ్రీనివాసరావు సేవలు మరువలేనివి

మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం :స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ శ్రీనివాసరావు అలియాస్ గంజి స్వామి సేవలు మరువలేనివని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కొనియాడారు గురువారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద శ్రీనివాసరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ రావు లాంటి ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల నేడు స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహావిష్కరణ చేయడం తనకి ఎంతో అదృష్టమని పేర్కొన్నారు శ్రీనివాసరావు తన పిల్లలకు అందరికీ స్వాతంత్రంలో పాల్గొన్న ఆ మహనీయుల పేర్లను పెట్టుకోవడం గమనార్హమని ఈ సందర్భంగా తెలిపారు అంతకుముందు చెంబకూరు మూడు రోడ్ల కూడలిలో గట్టు వెంకటరమణ స్వామి ఆలయానికి 70 లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు శ్రీనివాసరావు తో పాటు స్వాతంత్ర సమరంలో పాల్గొన్న పుంగనూరు నియోజకవర్గ వాసి శివ శంకరయ్య ను ఘనంగా సత్కరించారు శివశంకరయ్యకు మదనపల్లి రామసముద్రం మండల కేంద్రాలలో ఎక్కడ కోరుకుంటే అక్కడ నివాస స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెప్పారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి శివశంకరయ్య కు మరింత గౌరవం కల్పిస్తామని తెలిపారు కార్యక్రమంలో పుంగనూరు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ స్వాతంత్ర సమరయోధుడు శ్రీనివాసరావు కుమారులు సీతారామయ్య బాబ్జి కామకోటి ప్రసాద్ రావు సీతారామాంజనేయులు రాజశ్రీ మెడికల్స్ పెద్దిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణంరాజు శివశంకర్ అప్పి స్వామి తిప్పన్న ముని వెంకటస్వామి రాజేష్ చలపతి నాయుడు మట్లవారిపల్లి కృష్ణమూర్తి అల్తాఫ్ భాష వాహీద్ శ్రీకాంత్ జయ కుమార్ మహేష్ రెడ్డి సుధాకర్ రెడ్డి రూపేష్ రెడ్డి రామ్మూర్తి శివారెడ్డి అహ్మద్ భాషా నాగనపల్లె కృష్ణమూర్తి రామిరెడ్డి స్థానికులు బండ్ల ప్రభాకర్ కోలా హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గా నాగరాజ

విశాలాంధ్ర-రామసముద్రం : ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్గా అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ఆర్ ఐ గా పనిచేసే నాగరాజ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు నాగరాజాను తహసిల్దార్ నిర్మలా దేవి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు సీనియర్ అసిస్టెంట్ రెడ్డప్ప వీఆర్వోలు రైతులు అభినందించారు.

యోధులకు వందనం.. మీ సేవలు మరువం

విశాలాంధ్ర-రామసముద్రం : స్వాతంత్ర సమరయోధులకు వందనం మీ సేవలు మరువం అంటూ రామసముద్రం మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఎంపీపీ డాక్టర్ బి.ఎం కుసుమకుమారి స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు రామసముద్రం సర్పంచ్ గౌని వారి కవిత మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ సచివాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ నిర్మల దేవి జండా ఎగరవేశారు.ఆదర్శ పాఠశాలలో చైర్మన్ బాలాజీ జెండా ఎగురవేశారు మట్లవారిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చైర్మన్ కృష్ణమూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి ఎంఈఓ హేమలత కృష్ణంరాజు యాదవ్ శివ శంకర్ స్థానిక రజేష్ బీసీ సెల్ వెంకట రమణ నాగరాజా తతలు పాల్గొన్నారు.

వాడవాడల రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

విశాలాంధ్ర -గుర్రంకొండ : ఘనంగా పంద్రాగస్టు వేడుకలు గుర్రంకొండ మండలంలో నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలను నివాళులర్పించారు. తాసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్ పోలీస్ చదవడంలో ఎస్సై జాతీయ జెండాలను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర అలియాస్ అప్పల జడ్పిటిసి సమీన్ ముక్తియార్, ఎంపీటీసీ ఎజాస్ అహ్మద్, ఎల్ వి రమణ ఎంపీడీవో వెంకటేశ్వర్లు సూపర్డెంట్ నాగ శివారెడ్డి ఎంఈఓ సురేంద్రబాబు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం: భీమేశ్వర రావు

విశాలాంధ్ర-పీలేరు: శాంతి,స్వేచ్ఛ,స్వతంత్రాన్ని భావితరాలకు అందించడమే మన కర్తవ్యమని, మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మమనిపీలేరు మండల తహసీల్దార్ భీమేశ్వర రావు కొనియాడారు. ఆయన పీలేరు తహసీల్దార్ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యాలయంసిబ్బందితో జాతీయ జండాను ఎగుర వేశారు.పీలేరు మండలంలోని పోలీస్ స్టేషన్, కోర్టు ప్రాంగణం,ఎంపీడీఓ కార్యాలయం,పట్టణంలోని పాఠశాలలు, పలు చోట్ల జాతీయ జండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,విద్యార్థినీ విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అన్నదానానికి కూరగాయలు వితరణ

విశాలాంధ్ర- రామసముద్రం : ప్రముఖ పుణ్యక్షేత్రాలలో భక్తులకు అందించే ఉచిత అన్నదాన కార్యక్రమానికి తనవంతుగా కూర గాయలు ఉచితంగా ఇస్తున్నట్లు మండలంలోని అరికెల పంచా యితీ ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రైతు అమరనాథ్ రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 నుండి తిరు మల తిరుపతి కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థలం పుణ్యక్షేత్రాలకు ఉచితంగా తన సొంత ఖర్చులతో లారీ ఏర్పాటు చేసి కూర గాయలు అందిస్తున్నట్లు చెప్పారు టమోటాను ఈచర్ వాహ నంలో పంపారు. రైతు అమర్నాథ్ రెడ్డిని పలువురు అభినందించారు.

మేము సైతం ఆధ్వర్యంలో నిత్యవసరకులు పంపిణి

విశాలాంధ్ర- పీలేరు : మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 30 నిరుపేద కుటుంబాలకు నిత్యవసరకులు పంపిణి చేయడం జరిగిందని మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షాహీన్ షా తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇండియన్ గ్యాస్ అధినేత అమరేంద్రనాయక్ పాల్గొన్ని మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులను ఎప్పటికీ మరవరాదని వారి ఆదర్శాలను పాటిస్తూ మరింతగా మన దేశం ప్రగతి కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అతికా షఫీ ఉల్లా(అందరివాడు) పటాన్ మౌలా మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షైక్ షాహింషా, సెక్రెటరీ మోదిన్ భాష (బుజ్జు) జాయింట్ సెక్రెటరీ కలకడ బాబు, ట్రెజరర్ షాజహాన్,సలహాదారులు కరాటి దామోదర్, పటాన్ సయ్యద్ బాషా, మొహమ్మద్ హుస్సేన్, జావీద్ వాలంటరీ ఇంచార్జ్ సుహెల్, మహమ్మద్ జేసీబీ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎందరో మహనీయుల త్యాగఫలం నేటి స్వాతంత్ర్యం

విశాలాంధ్ర-సంబేపల్లి : ఎందరో మహనీయుల త్యాగఫలమే మనము అనుభవిస్తున్న నేటి ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు అని తాసీల్ధార్ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మండలవ్యాప్తంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసీల్ధార్ వెంకటేశ్వర్లు,పోలీస్ స్టేషన్లో ఎస్సై భక్తవత్సలం,గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంతే గాక మోడల్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు మరియు సంబేపల్లి మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు,బీజేపీ నాయకులు రేపన శివప్రసాద్ టీడీపి యువ నాయకులూ వేణుగోపాల్ నాయుడు పాల్గొనీ జెండా వందనం చేశారు.మండలంలో వివిధ ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో సిబ్బంది మువ్వన్నెల జండాలను రెపరేపలాడించారు.

ఇమ్యూస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప : ఇండియన్ మెడికల్ ఎడ్యుకేషన్ వెల్ ఫేర్ సర్వీస్ (ఐఎం ఇ డబ్ల్యూయస్) సెవెంత్ డే అడ్వంటిస్ట్ ఆధ్వర్యంలో మామిళ్ళపల్లి ఇమ్యూస్ క్యాంపస్ ఆఫీస్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యస్‌డిఎ స్కూల్ ప్రిన్సిపాల్ జె. జేసుదాస్ జెండా ఎగుర వేశారు,ప్రెసిడెంట్ ఎం.శ్యాంసన్ మాట్లాడుతూ నేటి ఈ స్వాతంత్రం ఎందరో త్యాగ ఫలితం అని, వారి అడుగుజాడల్లో నేటి యువత నడవాలని సందేశమిచ్చారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు సెలక్ట్ అయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎ శ్రీకాంత్‌ను ఆహ్వానించి అభినందించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని ఇమ్యూస్ ద్వారా అందజేశారు. ఇమ్యూస్ సంస్థ ఇలాంటి పేద విద్యార్థులకు,చదువులకే ,కాకుండ అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా సహాయం చేస్తుందని పి ఆర్ కేతి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ జి ఎలీషా,సెక్రటరీ ఎంఆర్ రాంబాబు ట్రెజరర్, డైరెక్టర్స్ పిఆర్‌సి హెచ్ జాన్,ఎం సుభాషిణి లు పాల్గొని శ్రీకాంత్ ను అభినందించారు.

వెంకటేశ్వర స్కూల్‌లో ఇండిపెండెంట్స్ డే

విశాలాంధ్ర- సిద్దవటం :సిద్ధవటం మేజర్ గ్రామపంచాయతీ దిగువపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల డెవలప్మెంట్ ఆఫీసర్ జవహర్ బాబు, మండల వైద్యాధికారి రంగ లక్ష్మి, రైల్వే కోడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేంద్ర హాజరయ్యారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీరామ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కూడా దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ శ్రీరామ్ కిరణ్ కుమార్, హెచ్‌ఎం శ్రీవాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిరీష, శారద, రాణి, కరీమునిషా, వరలక్ష్మి ఎన్ శిరీష, సుమతి, కుమారి, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం



విశాలాంధ్ర -ఖాజీపేట : ఎందరో మహనీయుల త్యాగ ఫలి తంగా భారత దేశానికి స్వాతం త్రం సిద్ధించిందని మండల తహసీల్దారు సరస్వతి పేర్కొ న్నారు.78వ స్వాతంత్ర దినో త్సవ వేడుకలను పురస్కరించు కొని గురువారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు సరస్వతి పతాక ఆవిష్కరణ గావించారు. అదే విధంగా ఎంపీడీవో కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షుడు ఆబు బకర్ సిద్ధిక్ జెండా ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పతాకావిష్కరణలో వైద్యాధికారి ముబీన్,స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన ఆవిష్కరణలో ఏ ఎస్ ఐ నాగరాజు, రైటర్ ప్రతాపరెడ్డి, సిబ్బంది జాతీయ పతాకానికి వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం అనేది మనల్ని మన చరిత్రలో అనుసంధానించే ఒక అందమైన సందర్భం అన్నారు. మనం పీల్చే స్వేచ్ఛ వాయువుల వెనుక ఎంతోమంది ప్రాణదానం ఉందన్నారు. మన స్వాతంత్ర్య దినోత్సవాన్ని మన చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించారన్నారు. స్వాతంత్ర్యాన్ని పొందేందుకు మన భరతమాత పడినంత ఆవేదన, ఎంతోమంది భరతమాత ముద్దుబిడ్డలు తమ ఆయువులను త్యాగం చేసి భరతమాతకు స్వేచ్ఛ అందించారన్నారు. ప్రతి సంవత్సరము ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారి ఆ త్యాగధనులను అందరం గుర్తు చేసుకోవాలన్నారు.ఘనంగా

ఆకర్షణీయంగా నిర్వహించిన విద్యా సంస్థలు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించాయి. ముందుగా తమ పాఠశాలలలో జాతీయ జెండాను ఆవిష్కరించి బస్టాండ్ కూడలికి విద్యార్థులతో కలిసి ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా విద్యా సంస్థలు విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. డీజే కోలాటం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు దేశ నాయకులు, భరతమాత వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కస్పాండెంట్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం అనేది మనల్ని మన చరిత్రలో అనుసంధానించే ఒక అందమైన సందర్భంఅన్నారు. మనం పీల్చే స్వేచ్ఛ వాయువుల వెనుక ఎంతోమంది ప్రాణ దానం ఉందన్నారు. ఎంతో మంది భరతమాత ముద్దుబిడ్డలు తమ ఆయువులను త్యాగం చేసి భరతమాతకు స్వేచ్ఛ అందించారన్నారు. ప్రతి సంవత్సరము ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారి ఆ త్యాగధనులను అందరం గుర్తు చేసుకోవాలన్నారు.విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి కృప, సాయి తేజ, గౌతమ్, విజేత కరస్పాండెంట్లు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలు త్యాగం చేయాడానికి సిద్ధంగా ఉండాలి

11వ బెటాలియన్ కమాండెంట్ రవి శంకర్

విశాలాంధ్ర-సిద్దవటం : ఏపీఎస్పీ పోలీసులు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేయాడానికి సిద్ధంగా ఉండాలని 11వ బెటాలియన్ కమాండెంట్ రవి శంకర్ పిలుపు నిచ్చారు. సిద్దవటం మండలంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11వ బెటాలియన్ కమాండెంట్ పి రవి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 11వ బెటాలియన్ లో అంకిత భావంతో పనిచేసిన అధికారులకు, సిబ్బంది, ఆఫీస్ స్టాఫ్ కి "సేవ పతకాలు", అప్రిసియేషన్ లెటర్స్ లను కమాండెంట్ చేతులమీదుగా అందజేశారు. కమాండెంట్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలు, ప్రాణాలు అర్పించడం వల్ల మనము స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. అలాంటి వారిని మరువకుండా వారిని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని అవసరమైతే దేశం కోసం ప్రాణాలు త్యాగం చేయాడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యాక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఆర్. విల్సన్ కేర్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, ఏ.ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ధ్వజారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు డైనమిక్ లీడర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి కి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి శాలువా కప్పి పూలమాలవేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెంకటరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నాయని హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం.. తహశీల్దార్

విశాలాంధ్ర-సిద్దవటం : ఆంగ్లేయుల గుప్పెట్లో ఉన్న భారతదేశాన్ని ఎందరో మహానుభావుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్యం వచ్చిందని సిద్దవటం తహశీల్దార్ మురాషావలి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఒక నాటి జిల్లా కేంద్రమైన సిద్దవటంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం మొక్కలు నాటడం సంతోషకరం:

78 వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు మొక్కలు నాటడం సంతోషకరమని తహసీల్దార్ మురాషావలి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం మట్లిరాజుల కోటలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ముఖ్య అతిధిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తి అయి 78 వ సంవత్సరంలోకి అడుగు పెట్టామన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు సర్వేక్షణ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సిద్దవటం ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అటవీశాఖ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రవేటు పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారులు, ఆయా పాఠశాలాల యజమాన్యాలు ఘనంగా నిర్వహించారు.

మహాత్మా మన్నించు..!

జోరుగా మద్యం,మాంసం విక్రయాలు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలో భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజైన గురువారం నాడు మద్యం, మాంసం విక్రయాలు జోరందుకున్నాయి. నిషేధిత రోజులైన స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం గాంధీ జయంతి రోజుల్లో మద్యం మాంసం విక్రయాల బహిష్కరణ నిబంధనలను ఉల్లంగిస్తూ విచ్చలవిడిగా మద్యం ఏరులై పారిస్తున్నారు. అరికట్టవలసిన ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తుండటం తో మద్యం దుకాణాల పరిసర హెూటళ్ళు సైతం మద్యం గొలుసు దుకాణాలగా మారాయి. నిబంధనలు తుంగలో తొక్కి మద్యం, మాంసం విక్రయాలు సాగించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం వద్ద శివ శంకర్ రెడ్డి ప్రత్యేకాధికారిచే 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం స్వాతంత్ర్యం పొందిన ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా సిబ్బందికి సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు, విపత్తు సమయంలో, ఆరోగ్య పరిరక్షణలో, రక్త దాన కార్యక్రమాల్లో, అత్యంత గొప్పవి అని మన దేశ అభివృద్ధికి, సుస్థిరతకు, మానవతా విలువలకు సిబ్బంది చేస్తున్న కృషి అత్యంత ప్రధానమైనదని తెలియచేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం మనందరికీ మరింత స్ఫూర్తిని, ప్రేరణను అందిస్తుందని తెలియచేశారు. సమాజానికి అందిస్తున్న సేవలు కొనసాగిస్తూ, సమర్థంగా పనిచేయాలని మన దేశం మరింత శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలియ చేశారు.

ప్రొద్దుటూరు శాఖ గ్రంధాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు శాఖ గ్రంధాలయం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రు డు, రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయుడు వెంకట సుబ్బయ్య లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం డ్రాయింగ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటి కార్యక్రమంలో పాల్గొని విజేతలైన విధ్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధా లయ అధికారిణి టి.తిరుపతమ్మ, హెల్పర్‌లు పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మీ దేవి వ్రతం

విశాలాంధ్ర- రామాపురం: పవిత్ర శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చు శుక్రవారం హిందు మహిళలు వరలక్ష్మి దేవి వ్రతమును ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. ఈ మాసంలో నాలుగు శుక్రవారం కూడా ఈ వరలక్ష్మి వ్రతం ఆచరిస్తారు. కానీ రెండవ శుక్రవారం చాలా విశిష్టంగా ఈ వ్రతమును చేసుకుంటారు. మండలంలోని అన్ని గ్రామాలలో పూజలు తమ తమ ఇండ్లలో ఈ వ్రతం కోసం అరటి పిలకలు కొబ్బరికాయలు విశేషంగా పలరకాల పండ్లు పూలతో అభిషేకాలు ప్రసాద నైవేద్యాలు కలశం గౌరీ దేవిని ఏర్పాటు చేసుకొని అమ్మవారిని పూజలతో ఆహ్వానిస్తారు. కలశం గౌరీ దేవిని ఏర్పాటు చేసుకొని అమ్మవారిని పూజలతో ఆహ్వానిస్తారు.

మన్యం వీరుడు అల్లూరి :చమర్తి

అట్టహాసంగా అల్లూరి విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర -రాజంపేట: బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశం కోసం ప్రాణాలను అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. పెనగలూరు మండల కేంద్రంలోని ఈటమార్పురం గ్రామం నందు పర్యటిస్తూ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు స్వతంత్ర సమరయోధులు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర చరిత్రలో ఒక మహెూత్సవాల శక్తి అల్లూరి అని, సీతారామ రాజు జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అన్నారు.సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుం దని నమ్మి దాని కొరకే తన ప్రాణాలను సైతం అర్పించిన మహా యోధుడు అల్లూరే నన్నా రు. అంతకుముందు గ్రామం లో పర్యటించిన ఆయనకి పెద్ద ఎత్తున స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా గ్రామ ప్రజలు సత్కరించారు. ఈకార్యక్రమంలో పార్లమెంటు అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ బిజెపి యువ నాయకులు చమర్తి మహేష్ రాజు, గాలివీడు శ్రీనివాసరాజు, రాజంపేట పట్టణ అధ్యక్షు లు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, వెంకటవెంకట రమణ రాజు, స్థానిక సర్పంచ్ శంకర్ రెడ్డి,ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీ నారాయణ నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, మునక్కాయలపల్లె రమణ రాజు, హత్యరాల దేవస్థానం మాజీ చైర్మన్ శంకర్ రాజు, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, పులపుత్తూరు మల్లికార్జున రాజు, సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

78 ఏళ్ల స్వాతంత్ర్యంలో మహిళలకు రక్షణ ఏది

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పసి పిల్లలు మొదలుకొని ముసలి వారి వరకు మహిళలకు ఇంట బయట రక్షణ లేదని ఇందుకు నంద్యాల జిల్లాలోని ముచ్చుమర్రిలో మైనర్ బాలురు మైనర్ బాలికపై చేసిన అత్యాచారం, కలకత్తాలో మెడికల్ విధ్యార్థినిపై జరిగిన అత్యాచారాలు నిదర్శణం అని చైతన్య మహిళా సంఘం కన్వీనర్ పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సర్కిల్‌లో మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవం నాడు నిరసనన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా పద్మ మాట్లాడుతూ కుటుంబంలో తండ్రి, బాబాయి అన్న ఇలా కుటుంబ సభ్యులే, బంధువులే మద్యం మత్తులో అత్యాచారాలు చేసిన సంఘటనలు కూడ ఎన్నో దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ఈ అత్యాచారాలు హత్యలు జరగడానికి కారణం సెల్‌ఫోన్స్‌లోని వెబ్‌సైట్లు, అశ్లీల వీడియోలు, ఏరుల్లా పారుతున్న మద్యం, యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్, గంజాయి ఆరణం అని నేర విచారణలో తేలాయన్నారు. సమాజం పక్కదారి పడుతున్న సమయంలో సమాజాన్ని అతలాకుతలం చేస్తూ ప్రభావాన్ని వేస్తూ జనాభాలో సగ భాగం అయిన మహిళలకు రక్షణ లేని ఒక పరిస్థితి ఉన్నప్పుడు ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఆ పరిస్థితికి అడ్డుకట్ట వేస్తూ నియంత్రణ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, జమాతే ఇస్లాం మహిళా అధ్యక్షురాలు రెహానా, రాయలసీమ విధ్యార్ధి శక్తి కన్వీనర్ వడ్ల హరిత, రాయలసీమ మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మిదేవి, రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ మహమూద్, బాష, ఏపీ ఎన్జీవోస్ ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్ జయమ్మ, జనవిజ్ఞాణ వేదిక సురేష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మురళీ ప్రసాద్, దళిత సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, చైతన్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చిన్న, రచయిత జింకా సుబ్రమణ్యం, టీడీపీ యూత్ కన్వీనర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు (461) సాధించిన యోగేశ్వర్ అనే విద్యార్థికి గురువారం ఎర్రంరెడ్డి ఈశ్వరప్రసాద్ రెడ్డి పక్షాన సమీప బంధువులు రూ.10116లు నగదు బహుమతిని అందజేశారు. 1992-93 విద్యా సంవత్సరం నుండి ప్రతి ఏడు నగదు పురస్కారాన్ని ఈశ్వరప్రసాద్ రెడ్డి అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం కూడా ఈశ్వరప్రసాద్ రెడ్డి సమీప బంధువులు ఎర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆయన పక్షాన నగదును అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓం శాంతిలో ముందస్తు వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నగరంలోని ఓంశాంతి నగర్‌లో వెలసిన ఓం శాంతి భవన్‌లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పాటు రక్షా బంధన్, శ్రీకృష్ణా జన్మాష్టమి ముందస్తు వేడుకలను ఆంధ్ర కర్ణాటక జోన్ అదనపు ఇన్‌చార్జి రాజయోగిని బికె గీతాదేవి, బెంగుళూరు నుంచి విచ్చేసిన బికె పవిత్ర అక్కయ్య కలిసి ప్రారంభించి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓం శాంతి కేంద్రానికి చెందిన 20 మంది బ్రహ్మకుమారిలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పురపాలిక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించిందని గుర్తుచేశారు. అంతకుముందు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో మండల తాహసీల్దార్ శోభన్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా పోలీసుస్టేషన్ వద్ద సీఐ నరేష్‌బాబు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వద్ద జ్యోత్స్న, ప్రియాంక, శ్రీనాధ్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , గోపవరం

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444